



RNI NO : APTEL/2016/69464

# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 4

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

శనివారం 30 మే 2026

## ఏపీలో గ్రీన్ ఎనర్జీ కారిడార్

● 18 గిగావాట్లను ప్రధాన గ్రిడ్‌కు కనెక్ట్ చేసేలా సుమారు రూ.22 వేలకోట్లతో ప్రతిపాదనలు ● ప్రభుత్వ భవనాలపై సోలార్ ఏర్పాటు పనులు త్వరితగతిన చేపట్టాలి ● 2,898 హాస్టళ్లు, స్కూళ్లలో నెట్ జీరో విధానంలో సోలారైజేషన్ ● నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పీఎం సూర్యఘర్ అమలు ● -విద్యుత్ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి,కలంకౌంటర్ :** రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఏర్పాటు చేసి.. ఆ మేరకు విద్యుత్ నెట్ వర్క్‌ను మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు గ్రీన్ ఎనర్జీ కారిడార్-3లో భాగంగా సుమారు రూ. 22 వేల కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ శాఖపై సమీక్షించారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ అంశం సహా విద్యుత్ సరఫరా పరిస్థితి, వచ్చే ఆరు నెలల ప్రణాళిక, పీఎం సూర్య ఘర్, పీఎం కుసుమ్, పీఎంఈ-డ్రైవ్ పథకాల పురోగతి, ఏపీఐఈసీ పాలసీ కింద ఆమోదించిన వివిధ ప్రాజెక్టుల పరిస్థితి, నెడ్‌క్యాప్ బలోపేతం, డిజిటల్ ట్విన్ గ్రిడ్ నిర్మాణం వంటి అంశాలపై చర్చించారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్‌లో భాగంగా ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్ విస్తరించే అంశంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని సీఎం చంద్రబాబు అధికారులను అడిగారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్-3 కింద సుమారు 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ మేరకు కొత్త ట్రాన్స్‌మిషన్ లైన్లు, పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్టు వెల్లడించారు. మొత్తంగా 18 గిగావాట్లల్లో సోలార్ ద్వారా ఉత్పత్తి అయ్యే 11 గిగా వాట్ల విద్యుత్ ను... అలాగే పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయ్యే సుమారు 7 గిగావాట్ల విద్యుత్ ను ప్రధాన గ్రిడ్ కు అనుసంధానించేలా చర్యలు తీసుకుంటున్నట్టు అధికా రులు వివరించారు. ఈ మేరకు 2,261 కిలో మీటర్ల మేర కొత్త ట్రాన్స్ మిషన్ లైన్లు వేయ నున్నట్టు వెల్లడించారు. ఈ కారిడార్లో భాగంగా 9,500 మెగా వాట్ల సామర్థ్యంతో 5 భారీ పూలింగ్ స్టేషన్లను నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్టు అధికారులు వెల్లడించారు. ముదిగుబ్బ, తలుపుల, రామాయపట్నం, పోరుమామిళ్ల, కొప్పాక ప్రాంతాల్లో పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్టు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... గ్రీన్ ఎనర్జీలో 160 గిగా వాట్ల ఉత్పత్తికి లక్ష్యం నిర్దేశించుకున్నామని.. దానికి అనుగుణంగా నెట్ వర్క్‌ను కూడా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఏపీ గ్రీన్ ఎనర్జీ కారిడార్ పూర్తి అయితే.. రాష్ట్రంలో డేటా సెంటర్లకు అవసరమైన విద్యుత్ ను సరఫరా చేసేందుకు ఈ నెట్ వర్క్ బాగా ఉపకరిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇక విద్యుత్ మౌళిక సదుపాయాలు పెరిగితే.. ఆయా రంగాల్లో పెట్టుబడులు కూడా పెద్ద ఎత్తున వస్తాయని సూచించారు. ఈ ప్రాజెక్టును మొదలు పెట్టడంతోపాటు... టైమ్ బౌండ్ కార్యక్రమంగా పెట్టుకుని పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు.

**పీఎం సూర్య ఘర్ అమలులో వేగం పెరగాలి..** సమీక్షలో భాగంగా పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ వంటి పథకాల అమలుపై సీఎం అధికారులతో చర్చించారు.

అలాగే ప్రభుత్వ భవనాల సోలారైజేషన్ పనులు ఎంత వరకు వచ్చాయని అధికారులను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 200 మెగా వాట్ల సామర్థ్యంతో ప్రభుత్వ భవనాల సోలారైజేషన్ ప్రక్రియను మొదలు పెట్టినట్టు అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ భవనాల సోలారైజేషన్ ప్రక్రియలో భాగంగా రెస్కో మోడల్ అనుసరిస్తున్నామని అధికారులు తెలిపారు. నెట్ మీటరింగ్ విధానంలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయనున్నట్టు అధికారులు తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ కింద చిత్తూరు జిల్లాలోని 78 గురుకుల పాఠశాలలు, వసతి గృహాలను ఎంపిక చేసినట్టు చెప్పారు. అలాగే నెట్ జీరో విధానంలో హెల్తీ క్యాంపస్ లను తీర్చిదిద్దేలా సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసేందుకు 2,898 హాస్టళ్లు, స్కూళ్లలో గుర్తించినట్టు అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, స్కూళ్లలో సోలార్ వినియోగం పెరిగితే.. ప్రభుత్వంపై విద్యుత్ భారం తగ్గుతుందని సీఎం చెప్పారు. ఈ విషయంలో అధికారులు పూర్తిగా ఫోకస్ పెట్టాలని స్పష్టం చేశారు. పీఎం సూర్యఘర్ పథకం అమల్లో ఏపీ నాలుగో స్థానంలో ఉందని... అగ్రస్థానంలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి 1,35,821 ఇళ్లకు సోలార్ ప్యానెళ్లు అమర్చామని.. మిగిలిన వాటిని ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఇక బీసీ వర్గాలకు రూ. 20 వేల సబ్సిడీతో 10 లక్షల ఇళ్లకు సోలార్ ప్యానెళ్లను బిగించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని... వీటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం సూచించారు. ఇక రాష్ట్రంలో ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. 131 ప్రాంతాల్లో 577 ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రక్రియను ప్రారంభించినట్టు అధికారులు వెల్లడించారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీకి చెందిన 'ప్రవాహ్' సంస్థ ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ సహకారంతో, ఏపీఈపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ సాంకేతిక నష్టాలను తగ్గించేలా చర్యలు తీసుకుంటున్న విధానాన్ని అధికారులు ప్రజెంట్ చేశారు. ఈ తరహాలో విద్యుత్ సరఫరా కోసం దేశంలోనే మొదటిసారిగా డిజిటల్ ట్విన్ గ్రిడ్ రూపొందిస్తున్నట్టు అధికారులు వెల్లడించారు. ఈ సమీక్షలో భాగంగా విద్యుత్ డిమాండ్ ఏ మేరకు ఉందనే విషయాన్ని అధికారులు సీఎంకు

2లో

## షోలింగర్ యోగ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న మంత్రి లోకేష్








**షోలింగర్,కలంకౌంటర్ :** తమిళనాడు రాష్ట్రం రాణిపేట జిల్లా షోలింగర్ పట్టణంలోని ప్రసిద్ధ అమృతవల్లి తాయారు యోగ నరసింహస్వామి వారిని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దర్శించుకున్నారు. ఈ ఉదయం షోలింగర్ కు చేరుకున్న మంత్రి లోకేష్ కు స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. అనంతరం రోప్ వే మార్గంలో కొండపై ఉన్న ఆలయానికి చేరుకుని యోగ నరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు మంత్రికి వేదాశీర్వచనం చేసి శాలువాతో సత్కరించారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం యోగ నరసింహస్వామి ఆలయం సమీపంలోనే మరో కొండపై కొలువై ఉన్న శ్రీ యోగ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని మంత్రి సందర్శించారు. కాలినడకన 420 మెట్లు ఎక్కి యోగ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరిగివస్తూ మార్గమధ్యలో భక్తులను మంత్రి లోకేష్ ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పులివర్తి నాని, గురజాల జగన్మోహన్, డాక్టర్ కే.మురళీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల అడ్డుకట్టకు "ఏపీ సైబర్ గార్డ్"

● 6 పిల్లర్స్ రెస్పాన్స్ టీమ్స్‌తో నేరాలకు అడ్డుకట్ట ● ప్రజలను నిత్యం అప్రమత్తం చేయాలి...సైబర్ పెట్రోలింగ్ జరగాలి ● సైబర్ మోసాలపై ఫిర్యాదు అందిన మరుక్షణమే వార్ రూంలో జీరో ఎఫ్ఐఆర్ ● ఏపీలో సైబర్ నేరానికి పాల్పడితే... తప్పించుకోలేమనే భయం క్రిమినల్స్‌కు కలగాలి ● ప్రజలు నష్టపోకుండా బ్యాంకులు సహకరించాలి ● సైబర్ నేరాల అడ్డుకట్టకు పోలీసు శాఖ కార్యాచరణపై సమీక్షలో సీఎం చంద్రబాబు

**అమరావతి,కలంకౌంటర్ :** రాష్ట్రంలో సైబర్ నేరాల అడ్డుకట్టకు జీరో ఎఫ్ఐఆర్ విధానం అమల్లోకి తేవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. బాధితులు సైబర్ వార్ రూమ్‌కు ఫోన్ చేసిన వెంటనే జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ద్వారా బ్యాంకులను అప్రమత్తం చేసి గోల్డెన్ అవర్ టైంను వినియోగించుకుని అకౌంట్ల నుంచి డబ్బులు బదిలీ కాకుండా చూడాలని సూచించారు. సైబర్ నేరాల అడ్డుకట్టకు బ్యాంకులూ సహరించాలన్నారు. సైబర్ నేరాలపై అన్ని వర్గాల ప్రజలను నిత్యం అప్రమత్తం చేయాలని, అవగాహనా కార్యక్రమాలు పెంచాలని సీఎం సూచించారు. పోలీస్ పెట్రోలింగ్ తరహాలోనే సైబర్ పెట్రోలింగ్ జరగాలని, ప్రజలు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా చూడాలని సీఎం సూచించారు. నేరం జరిగిన తర-ువాత ఫిర్యాదు రావడం, పోలీసులు విచారణ జరపడం కంటే...అసలు నేరమే జరిగే అవకాశం లేకుండా ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. రిటైర్డ్ ఉద్యోగులను టార్గెట్ గా చేసుకుని జరుగుతున్న నేరాల పట్ల వారికి అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. సైబర్ నేరాల అడ్డుకట్టకు తీసుకుంటున్న చర్యలపై సీఎం చంద్రబాబు సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షించారు. 6 పిల్లర్ రెస్పాన్స్ టీమ్స్‌తో వివిధ రకాల సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు తాము సిద్ధం చేస్తున్న ప్రణాళికలను



2లో

## చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్

● మహిళలను ఓటర్లుగా కాదు... నాయకత్వ శక్తిగా తీర్చిదిద్దడమే లక్ష్యం

● రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత



**అమరావతి,కలంకౌంటర్ :** మహిళా సాధికారతకు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచే కట్టుబడి పనిచేస్తోందని, మహిళలకు రాజకీయంగా మరింత ప్రాధాన్యత కల్పించే దిశగా చట్టసభల్లో 33 శాతం టికెట్లు కేటాయించాలని మహానాడు వేదికగా పార్టీ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. శుక్రవారం అమరావతిలో పాత్రికేయులతో మాట్లాడిన ఆమె, మహిళలను కేవలం ఓటర్లుగానే కాకుండా, సమాజ నిర్మాణంలో కీలక భాగస్వాములు, నిర్ణయాధికారులు, నాయకత్వ శక్తిగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో తెలుగుదేశం పార్టీ నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. భారతీయ సంస్కృతిలో మహిళలకు అత్యున్నత స్థానం ఉన్నప్పటికీ, ఒక దశలో మహిళలను వంటింటికే పరిమితం చేయాలనే సంకుచిత భావజాలం సమాజంలో పెరిగిందని ఆమె పేర్కొన్నారు. అలాంటి పరిస్థితుల్లో మహిళలకు సమాన హక్కులు, గౌరవప్రదమైన స్థానం కల్పించేందుకు మహానేత నందమూరి తారక రామారావు చారిత్రాత్మక సంస్కరణలు తీసుకువచ్చారని గుర్తుచేశారు. మహిళలకు కుటుంబ ఆస్తుల్లో సమాన హక్కులు కల్పించిన తొలి నాయకుడు ఎన్టీఆర్ గారేనని, అనంతరం దేశవ్యాప్తంగా అదే దిశగా చట్టాలు రావడానికి ఆంధ్రప్రదేశ్ మార్గదర్శకంగా నిలిచిందని తెలిపారు. మహిళా విద్యాభివృద్ధికి ప్రత్యేక మహిళా విశ్వవిద్యాలయాల ఏర్పాటు వంటి నిర్ణయాలు ఆయన దూరదృష్టికి నిదర్శనమన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలంటే రాజకీయాల్లో కూడా వారికి అవకాశాలు కల్పించాల్సిన అవసరాన్ని ఎన్టీఆర్ ఎంతో ముందుగానే గుర్తించారని హోంమంత్రి పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయడం ద్వారా వేలాది మంది మహిళలు ప్రజాప్రతినిధులుగా ఎదిగే అవకాశాలు లభించాయని తెలిపారు. తదుపరి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల ఆర్థిక సాధికారతకు మరింత బలం చేకూర్చారని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా డ్వాక్రా సంఘాల ద్వారా గ్రామీణ మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించి, మహిళలను ఆర్థికంగా స్వావలంబులుగా తీర్చిదిద్దారని అన్నారు. నేడు ఏ ప్రభుత్వం వచ్చినా డ్వాక్రా వ్యవస్థను కొనసాగించకుండా ఉండలేని పరిస్థితి ఏర్పడిందంటే, ఆ వ్యవస్థ బలాన్ని అర్థం చేసుకోవచ్చన్నారు. మహిళలు కేవలం ఉద్యోగాలు కోరుకునే స్థాయిలో కాకుండా, ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పంతో పనిచేస్తున్నారని తెలిపారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. అదే విధంగా మహానాడు వేదికగా ప్రకటించిన చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ నిర్ణయం మహిళల రాజకీయ సాధికారతకు కొత్త దిశను నిర్దేశించిందని హోంమంత్రి స్పష్టం చేశారు. మహిళలు కేవలం ఓటు హక్కు వినియోగించుకునే స్థాయిలోనే కాకుండా, ప్రజా విధానాలను రూపొందించే స్థాయికి ఎదగాలని తెలుగుదేశం పార్టీ ఆకాంక్షిస్తోందన్నారు. మహిళలకు సరైన అవకాశాలు, ప్రోత్సాహం కల్పిస్తే వారు రాజకీయాలు, పరిపాలన, విద్య, వ్యాపారం సహా అన్ని రంగాల్లో అసాధారణ ప్రతిభ కనబరచగలరని ఆమె పేర్కొన్నారు. మహానాడు కేవలం రాజకీయ కార్యక్రమం మాత్రమే కాదని, అది కార్యకర్తల భావోద్వేగాలకు ప్రతీక అని హోంమంత్రి తెలిపారు. తీవ్రమైన ఎండలను సైతం లెక్కచేయకుండా భారీ సంఖ్యలో మహిళలు మహానాడులో పాల్గొనడం పార్టీపై మహిళలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనమన్నారు. మహిళల గౌరవం, భద్రత, ఆర్థికాభివృద్ధి, రాజకీయ ప్రాతినిధ్యం కోసం తెలుగుదేశం పార్టీ భవిష్యత్తులో కూడా కట్టుబడి పనిచేస్తుందని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.

## ధరల స్థిరీకరణకు కూటమి ప్రభుత్వం చొరవ

● బహిరంగ మార్కెట్ ధరలపై నిరంతర సమీక్షకు ఆదేశాలు ● ఖరీఫ్ సన్నద్ధతపై వ్యవసాయ, పౌర సరఫరాల శాఖల సమన్వయం ● ప్రాధాన్య వరి రకాల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాలు ● ధరల స్థిరీకరణ సమావేశంలో మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్





**అమరావతి,కలంకౌంటర్ :** ప్రజలకు నిత్యావసర వస్తువులు అందుబాటు ధరల్లో లభించేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. బహిరంగ మార్కెట్‌లో ధరల మార్పులను నిత్యం సమీక్షిస్తూ, అవసరమైన చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ధరల స్థిరీకరణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల కమిటీ 8వ సమావేశం శుక్రవారం సచివాలయంలో జరిగింది. ఈ సమావేశంలో మంత్రుల కమిటీ సభ్యులు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ , వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ, పప్పులు, బియ్యం, వంట నూనెలు, టమోటా, ఉల్లిపాయల వంటి నిత్యావసర వస్తువుల డిమాండ్, రిటైల్ హోల్‌సేల్ మార్కెట్ ధరల పరిస్థితిపై అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణ ప్రభావంతో కొంతమేర ధరలు పెరిగినా, వాటిని నియంత్రించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉందన్నారు. ముఖ్యంగా దేశవ్యాప్తంగా వంటనూనెల ధరలు పెరిగిన నేపథ్యంలో రాష్ట్రంలో ప్రజలకు అందుబాటు ధరల్లో లభించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**ఖరీఫ్-2026 సీజన్‌కు ముందస్తు సన్నద్ధత..** రాబోయే ఖరీఫ్ సీజన్ దృష్ట్యా వ్యవసాయ , పౌర సరఫరాల శాఖలు సమన్వయంతో ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తున్నాయని మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, మనోహర్ తెలిపారు. రైతులు ప్రాధాన్యత కలిగిన వరి వంగడాలను సాగు చేసేలా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. డిమాండ్ తక్కువ ఉన్న వరి రకాల సాగు వల్ల ధాన్యం కొనుగోళ్ల సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా 1010, పీఆర్-126 వంటి రకాలలో అధిక శాతం నూక వస్తుండటంతో వినియోగానికి అనుకూలంగా లేకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని వివరించారు. ఈ అంశంపై క్షేత్రస్థాయిలో రైతులకు పూర్తి అవగాహన కల్పించేలా యంత్రాంగానికి సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. వచ్చే మూడు నెలల్లో ధరలను అదుపులో ఉంచేందుకు అవసరమైన ముందస్తు చర్యలపై అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చామని, మార్కెట్ పరిస్థితులను ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని మంత్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్స్-అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్, పౌర సరఫరాల కమిషనర్ కె. కన్నా బాబు, పౌరసరఫరాల కార్పొరేషన్ ఎండీ ఎస్. ఢిల్లీ రావు, ఆయిల్ ఫెడ్ ఎండీ బాలాజీ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన శుభాకాంక్షలు



**ఉయ్యూరు,కలంకౌంటర్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు ,మాజీ శాసనమండలి సభ్యులు యలమంచిలి బాబు రాజేంద్రప్రసాద్ పుట్టినరోజు సందర్బంగా శుభాకాంక్షలు తెలిపిన ఉయ్యూరు ఆర్యవైశ్య ప్రముఖులు వెంట్రప్రగడ శేష లక్ష్మి నారాయణ, వెంట్రప్రగడ వీరాంజనేయులు.

# మజ్జిగ వితరణ




**రాజమండ్రి,కలంకౌంటర్ :** స్వాతంత్ర సమరయోధులు . దాసరి సుబ్బారావు, లక్ష్మిలి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు దాసరి బ్రహ్మ గిరీష్ మజ్జిగ తయారు చేయించి, వచ్చిన బాటసారులకు, వ్యాపారస్తులకు తూర్పు గోదావరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ వాణిజ్య విభాగం అధ్యక్షుడు నల్లమిల్లి సుబ్బారావు చేతుల మీదుగా మజ్జిగ వితరణ చేయించారు.

# ఏజెంట్ అంజి గా రాబోతున్న జబర్దస్త్ ఫణి



**హైదరాబాద్,కలంకౌంటర్ :** శ్రీ లక్ష్మీ శ్రీనివాస ఫిలిమ్స్ & టాలీవుడ్ టైమ్స్ బ్యానర్ పై తల్లాడ సాయి కృష్ణ నిర్మాత గా, రామ్ తవ్వ సహా నిర్మాతగా రాబోతున్న వెబ్ సిరీస్ " ఏజెంట్ అంజి". జబర్దస్త్ ఫణి హీరో గా చేస్తున్న ఈ సిరీస్ లో ఆకెళ్ల ,కిషోర్ దాసు ɑ రవి రెడ్డి లు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సిరీస్ ప్రస్తుతం డబ్బింగ్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా హీరో జబర్దస్త్ ఫణి మాట్లాడుతూ డిటెక్టివ్ అంజి పాత్ర ద్వారా మీ అందరిని కడుపుబ్బా నవ్విస్తాను, మంచి కథ కథనం తో ఈ ప్రాజెక్టును ని సిద్ధం చేస్తున్నాం అని అన్నారు. ఆకెళ్ల మాట్లాడుతూ వైవిధ్యమైన పాత్ర లో ఏజెంట్ అంజి కి మామ పాత్ర లో కామెడీ తో రఫ్ ఆడేస్తాం. ప్రేక్షకుల సపోర్ట్ మాకు ఎప్పుడు ఉండాలి అని అన్నారు. నటుడు కిషోర్ దాస్ మాట్లాడుతూ రేణు స్వామి పాత్ర పోషిస్తున్నాను, సెల్ అనేది మన డైలీ లైఫ్ ఒక భాగం ఐనది, ఆ సెల్ ఫోన్ వాడుతూ బిజీ గా ఉండే స్వామి జి పాత్రలో నేను ఉండబోతున్నాను. రవి రెడ్డి,హేమ, స్వాతి నాగరాజు, రాంకీ, వినోద్ ఫిల్మ్ అకాడమీ స్టూడెంట్స్ బాను, మానస, శ్రీనివాస్ లు అలానే లావణ్య, విజయ్ రెడ్డి, శ్రీధర్, తదితరులు నటిస్తున్నారు. ఈ సిరీస్ కి శివ రాథోడ్ కేమెరా, సంగీతం- రామ్ తవ్వ, ఎడిటింగ్ ɑ డైరెక్షన్ - సాహిత్ నిర్మాతలు - తల్లాడ సాయి కృష్ణ ɑ రామ్ తవ్వ,

# ఏపీలో గ్రీన్ ఎనర్జీ కారిడార్

- నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పీఎం సూర్యఘర్ అమలు
- -విద్యుత్ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

(మొదటిపేజీ తరువాయి)

వివరించారు. జూన్ 2026 నుంచి నవంబర్ 2026 వరకు రాష్ట్రంలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 12,226 మెగావాట్లకు చేరి, రోజువారీ డిమాండ్ 226 నుంచి 261 మెగా యూనిట్లు వరకు ఉండే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. మే 21న రాష్ట్రంలో అత్యధికంగా 15,016 మెగావాట్ల గరిష్ట డిమాండ్ నమోదైందని చెప్పారు. మే 27 వరకు 7,060 మెగాయూనిట్ల విద్యుత్ వినియోగం జరిగిందని అధికారులు వెల్లడించారు. 2025తో పోలిస్తే ఏప్రిల్--మే 2026 కాలంలో గరిష్ట డిమాండ్ 14.48 శాతం నుంచి 16.77 శాతానికి విద్యుత్ వినియోగం పెరిగిందని అధికారులు చెప్పారు. రైతులకు ఆర్థికంగా లబ్ధికలిగే సీబీజీ(కంప్రెస్డ్ బయో గ్యాస్)ప్లాంట్ల ఏర్పాటును ప్రోత్సహించేలా పాలసీ చేశామని, సీబీజీ ప్లాంట్ల ఏర్పాటు విషయంలో అధికారులు చొరవ తీసుకుని త్వరితగతిత ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

**సీఎంను కలిసిన వరల్డ్ ఎకనమిక్ ఫోరం బృందం..** వరల్డ్ ఎకనమిక్ ఫోరం ప్రతినిధుల బృందం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో భేటీ అయింది. ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసిన దేశంలోనే తొలి థీమాటిక్ సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రీయల్ రెవెల్యూషన్- C4IR అమలు చేయాల్సిన కార్యాచరణపై ఈ బృందం చర్చించింది. C4IR ఏర్పాటుపై ఏపీ ట్రాన్స్ కో- వరల్డ్ ఎకనమిక్ ఫోరంతో గతంలోనే ఒప్పందం కుదిరింది. గ్రీన్ ఎనర్జీ, ఎనర్జీ ట్రాన్సిషన్, సైబర్ రెసిలియెన్స్ వంటి రంగాలపై C4IR అధ్యయనం చేయనుంది. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో ప్రపంచ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సూచించారు. వివిధ రకాల విద్యుత్ ఉత్పత్తి మోడళ్లను పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి బెస్ట్ మోడల్ తయారు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విశాఖ డేటా సెంటర్ కారిడార్, గ్రీన్ హైడ్రోజన్ పెట్టుబడులు, పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని C4IR కార్యాచరణతో అనుసంధానం చేయాలని సూచించారు. రిజల్ట్ ఓరియేంటేషనుతో C4IR పని చేయాలని సీఎం ఆదేశించారు. వచ్చే దావోస్ సదస్సు నాటికి నాటికి ఏపీ సాధించిన పురోగతిని ప్రదర్శించే స్థాయికి తీసుకెళ్లాలని C4IRకు సీఎం సూచించారు. ఈ సమావేశంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్, సీఎస్ సాయిప్రసాద్, విద్యుత్, ట్రాన్స్ కో, జెన్కో, డిస్కంలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ట్రెండ్ సెట్ చేసిన మహానాడు--2026

## - టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు




**అమరావతి,కలంకౌంటర్ :** మహానాడు-2026 ఘన విజయంపై హర్షం వ్యక్తం చేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు... ఈ మహానాడు గిన్నిస్ రికార్డు స్థాయిలో విజయవంతం అవుతుందని తాను ముందుగానే చెప్పానని, అయితే తన అంచనాలకు మించి కార్యకర్తలు చరిత్ర సృష్టించారని పేర్కొన్నారు. ఇది కేవలం ఒక రాజకీయ సమావేశం కాదని... తెలుగుదేశం పార్టీ కార్యకర్తల అంకితభావం, క్రమశిక్షణ, సాంకేతికత పట్ల ఉన్న అవగాహన, పార్టీపై ఉన్న ప్రేమకు ప్రతీకగా నిలిచిందన్నారు.దేశ రాజకీయ చరిత్రలోనే ఒక ప్రాంతీయ పార్టీ నిర్వహించిన అతిపెద్ద డిజిటల్ రాజకీయ మహాసభగా మహానాడు-2026 నిలిచిందని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. 1,875 క్లస్టర్లు, 12 దేశాల నుంచి వేలాది మంది నాయకులు, కార్యకర్తలు పాల్గొనగా... 24.50 లక్షల మంది వర్చువల్‌గా భాగస్వామ్యం కావడం ద్వారా మహానాడు సరికొత్త రికార్డులు సృష్టించిందన్నారు. పొదుపు చర్యల్లో భాగంగా హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన ఈ మహానాడు ప్రపంచ రాజకీయ పార్టీలకు సైతం ఆదర్శంగా నిలిచిందని తెలిపారు.

**కార్యకర్తలే తెలుగుదేశం అసలైన బలం..** 1982లో పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు తెలుగుదేశం పార్టీని మోసింది, మోస్తోంది, భవిష్యత్తులో మోయబోయేది కార్యకర్తలేనని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని విధంగా సిద్ధాంతం కోసం, జెండా కోసం, నాయకత్వం కోసం ప్రాణాలు సైతం అర్పించే కార్యకర్తల సైన్యం తెలుగుదేశం పార్టీ సొంతమని కొనియాడారు. గత ఐదేళ్ల వైసీపీ అరాచక పాలనలో వేధింపులు, అక్రమ కేసులు, ఆర్థిక నష్టాలు ఎదురైనా పార్టీ జెండాను వదలకుండా నిలిచిన ప్రతి కార్యకర్తకు పాదాభివందనం చేస్తున్నామని అన్నారు. మెడపై కత్తి పెట్టినా "జై తెలుగుదేశం" అని ప్రాణత్యాగం చేసిన కార్యకర్తల త్యాగాల పునాదులపైనే ఈ పార్టీ నిలిచిందన్నారు.

**కార్యకర్తే అధినేత... చంద్రబాబు ఆచరణలో చూపిన నాయకత్వం..** పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మరోసారి "కార్యకర్తే అధినేత" అన్న నినాదాన్ని ఆచరణలో చూపించారని పల్లా తెలిపారు. కార్యకర్తల సంక్షేమం కోసం రూ.160 కోట్లకు పైగా ఖర్చు చేయడం, వారి కుటుంబాల విద్య, నైపుణ్యాభివృద్ధి, సాధికారత కోసం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేయడం చంద్రబాబు నాయకత్వ ప్రత్యేకత అని పేర్కొన్నారు.

**డిజిటల్ రాజకీయాలకు నారా లోకేష్ కొత్త నిర్వచనం ..** హైబ్రిడ్ మహానాడును విజయవంతంగా నిర్వహించడం వెనుక పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కృషి విశేషమని పల్లా కొనియాడారు. సాంకేతికతను రాజకీయ వ్యవస్థతో అనుసంధానం చేస్తూ ప్రతి కార్యకర్తను నేరుగా నాయకత్వంతో కలిపిన ఈ విధానం దేశ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలికిందన్నారు.

**మహిళలకు 33 శాతం రిజర్వేషన్... మహానాడు లో చారిత్రాత్మక నిర్ణయం..** మహానాడు-2026లో తీసుకున్న అత్యంత విప్లవాత్మక నిర్ణయాల్లో మహిళలకు 33 శాతం రాజకీయ రిజర్వేషన్ ఒకటని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. మహిళా సాధికారతకు ఎన్టీఆర్ పునాది వేయగా, చంద్రబాబు గారు ఆర్థిక స్వావలంబన కల్పించారని, ఇప్పుడు నారా లోకేష్ మహిళలను నేరుగా రాజకీయ నిర్ణయాధికార కేంద్రంలోకి తీసుకువచ్చే చారిత్రాత్మక నిర్ణయం ప్రతిపాదించారని అన్నారు. దేశవ్యాప్తంగా మహిళా రిజర్వేషన్ల గురించి చర్చలు జరిగినా... ఒక రాజకీయ పార్టీ తన సంస్థాగత నిర్మాణంలో, ఎన్నికల రాజకీయాల్లో 33 శాతం ప్రాతినిధ్యం కల్పిస్తామని ప్రకటించడం గొప్ప సంస్కరణ అని పేర్కొన్నారు. ఇది కేవలం రిజర్వేషన్ కాదని... మహిళలకు రాజకీయ అధికారం పంచిపెట్టే నిర్ణయమని అభివర్ణించారు.

**21 తీర్మానాలు... భవిష్యత్ కార్యాచరణకు మార్గదర్శనం..** మహానాడు వేదికగా 21 కీలక తీర్మానాలు ఆమోదించామని, ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరడం నుంచి మహిళా సాధికారత, యువత ఉపాధి, బీసీల అభ్యున్నతి, సామాజిక న్యాయం, సాంకేతిక అభివృద్ధి వరకు అన్ని అంశాలపై విస్తృత చర్చ జరిగిందని తెలిపారు. 88 మంది నాయకులు, కార్యకర్తలు వివిధ తీర్మానాలపై ప్రసంగించడం మహానాడుకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు.

**మహానాడు విజయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి..** మహానాడు విజయంతో ప్రయాణం ముగియలేదని, ఇక్కడ తీసుకున్న తీర్మానాలు, ప్రభుత్వ విజయాలు, పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం, మహిళా సాధికారత అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మహానాడు-2026ను ఘన విజయవంతం చేసిన పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్, నాయకులు, కార్యకర్తలు, సాంకేతిక బృందాలు, ప్రపంచవ్యాప్తంగా పాల్గొన్న తెలుగుదేశం కుటుంబ సభ్యులందరికీ పల్లా శ్రీనివాసరావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్లపై చెత్త వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించండి

## -కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి.






**తిరుపతి,కలంకౌంటర్ :** నగరంలో రోడ్లపైన, కూడళ్ళలో చెత్త వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బందిని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి సూచించారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా నగరంలోని ప్రగతి నగర్, ఉపాధ్యాయ నగర్, తిమ్మినాయుడుపాలెం, ఎన్జీవోస్ కాలనీ, జూ పార్క్ రోడ్డు తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను శుక్రవారం ఉదయం కమిషనర్ పరిశీలించారు. నగరంలోని రోడ్లపక్కన, కాలువల్లో, కూడళ్ళలో చెత్త వేయకుండా మీ ఇంటి వద్దకు వచ్చే మా సిబ్బందికి ఇవ్వాలని ప్రజలకు తెలిపారు. కాలువల్లో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా ఇంజినీరింగ్ అధికారులు జేసిబి ల ద్వారా చెత్త, మట్టి ఎప్పటికప్పుడు తొలగించాలని అధికారులను ఆదేశించారు. శ్రీవారి సన్నిధి దగ్గర రోడ్డు పై పొంగుతున్న మురుగునీటిని చూసి వెంటనే పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. పార్కుల్లో ఎక్కడ చెత్త వేయకూడదని, పార్క్ చుట్టూ ఉన్న చెత్తను, రోడ్డు ఇరువైపుల ఉన్న కలుపు మొక్కలను తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. ఉపాధ్యాయ నగర్ పెద్ద డ్రైనేజ్ కాలువలో చెత్త తొలగించి, తిరిగి ఎవ్వరూ చెత్త వేయకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, శానిటేషన్ సూపర్వైజర్లు చెంచయ్య, సుమతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అనాథ చిన్నారుల మధ్య మంత్రి తనయుడు జన్మ దిన వేడుకలు








**విజయవాడ,కలంకౌంటర్ :** ఉండవల్లిలోని కరకట్ట వద్ద సీఎం చంద్రబాబు నివాసం సమీపంలో ఉన్న 'చిగురు' అనాథ చిన్నారుల ఆశ్రమంలో రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తనయుడు జగదీశ్ సాయి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. అనాథ చిన్నారుల మధ్య జగదీశ్ సాయి తన పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి చిన్నారులకు నోట్‌బుక్స్, పెన్నులు, స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి సవిత, ఆమె తనయుడు జగదీశ్ సాయి చిన్నారులతో కలిసి అల్పాహారం చేశారు.


# ఏపీలో గ్రీన్ ఎనర్జీ కారిడార్



(మొదటిపేజీ తరువాయి)

నుంచి నవంబర్ 2026 వరకు రాష్ట్రంలో గరిష్ట విద్యుత్ డిమాండ్ 12,226 మెగావాట్లకు చేరి, రోజువారీ డిమాండ్ 226 నుంచి 261 మెగా యూనిట్లు వరకు ఉండే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. మే 21న రాష్ట్రంలో అత్యధికంగా 15,016 మెగావాట్ల గరిష్ట డిమాండ్ నమోదైందని చెప్పారు. మే 27 వరకు 7,060 మెగాయూనిట్ల విద్యుత్ వినియోగం జరిగిందని అధికారులు వెల్లడించారు. 2025తో పోలిస్తే ఏప్రిల్--మే 2026 కాలంలో గరిష్ట డిమాండ్ 14.48 శాతం నుంచి 16.77 శాతానికి విద్యుత్ వినియోగం పెరిగిందని అధికారులు చెప్పారు. రైతులకు ఆర్థికంగా లబ్ధికలిగే సీబీజీ(కంప్రెస్డ్ బయో గ్యాస్)ప్లాంట్ల ఏర్పాటును ప్రోత్సహించేలా పాలసీ చేశామని, సీబీజీ ప్లాంట్ల ఏర్పాటు విషయంలో అధికారులు చొరవ తీసుకుని త్వరితగతిత ఉత్పత్తి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.


**సీఎంను కలిసిన వరల్డ్ ఎకనమిక్ ఫోరం బృందం..** వరల్డ్ ఎకనమిక్ ఫోరం ప్రతినిధుల బృందం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో భేటీ అయింది. ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసిన దేశంలోనే తొలి థీమాటిక్ సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రీయల్ రెవెల్యూషన్- C4IR అమలు చేయాల్సిన కార్యాచరణపై ఈ బృందం చర్చించింది. C4IR ఏర్పాటుపై ఏపీ ట్రాన్స్ కో- వరల్డ్ ఎకనమిక్ ఫోరంతో గతంలోనే ఒప్పందం కుదిరింది. గ్రీన్ ఎనర్జీ, ఎనర్జీ ట్రాన్సిషన్, సైబర్ రెసిలియెన్స్ వంటి రంగాలపై C4IR అధ్యయనం చేయనుంది. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో ప్రపంచ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సూచించారు. వివిధ రకాల విద్యుత్ ఉత్పత్తి మోడళ్లను పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి బెస్ట్ మోడల్ తయారు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విశాఖ డేటా సెంటర్ కారిడార్, గ్రీన్ హైడ్రోజన్ పెట్టుబడులు, పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని C4IR కార్యాచరణతో అనుసంధానం చేయాలని సూచించారు. రిజల్ట్ ఓరియేంటేషనుతో C4IR పని చేయాలని సీఎం ఆదేశించారు. వచ్చే దావోస్ సదస్సు నాటికి నాటికి ఏపీ సాధించిన పురోగతిని ప్రదర్శించే స్థాయికి తీసుకెళ్లాలని C4IRకు సీఎం సూచించారు. ఈ సమావేశంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్, సీఎస్ సాయిప్రసాద్, విద్యుత్, ట్రాన్స్ కో, జెన్కో, డిస్కంలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


# సైబర్ నేరాల అడ్డుకట్టకు "ఏపీ సైబర్ గార్డ్"

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యమంత్రికి డీజీపీ వివరించారు.

**28 జిల్లాల్లో సైబర్ యూనిట్లు... 4 రీజనల్ హబ్‌లు : డీజీపీ..** ప్రజెంటేషన్‌పై డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ..."సైబర్ నేరాలను అరికట్టేందుకు సిక్స్ పిల్లర్ వ్యవస్థలతో ఏపీ సైబర్ గార్డ్ అనే సమగ్ర సైబర్ భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం. 6 పిల్లర్ సైబర్ భద్రతా వ్యవస్థలో సైబర్ వార్ రూం, 1930 కాల్ సెంటర్ డాష్ బోర్డ్, టెక్నాలజీఏఐ, కెపాసిటీ బిల్డింగ్, 3-టైర్ ఆర్కిటెక్చర్, ప్రజా చైతన్యం వంటి కార్యక్రమాలు చేపడతాం. 6 పిల్లర్స్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర స్థాయిలో ఒక సైబర్ వార్ రూంను ఏర్పాటు చేస్తున్నాం. దీని కోసం మంగళగిరిలోని 'ప్రభల టెక్ పార్క్'లో ఇప్పటికే భవనాన్ని ఎంపిక చేశాం. ఈ సైబర్ వార్ రూంలో ఎమర్జెన్సీ రెస్పాన్స్, సైబర్ థ్రెట్ ఇంటలిజెన్స్ అండ్ ఎనలటిక్స్, సైబర్ సెక్యూరిటీ ఆపరేషన్స్, సైబర్ ట్రైనింగ్ అండ్ అవేర్నెస్ రీసెర్చ్, లీగల్, పాలసీ అండ్ కంప్లైంట్స్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేషన్ వంటి మొత్తం 11 విభాగాలు పనిచేస్తాయి. రానున్న 30 రోజుల్లో ఆధునిక సదుపాయాలతో ఈ వార్ రూం అందుబాటులోకి వస్తుంది. ఇప్పటికే అందుబాటులో ఉన్న 1930 హెల్ప్ లైన్ కాల్ సెంటర్‌ను మరింత బలోపేతం చేస్తాం. జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ (చీజఞా), 1930 హెల్ప్‌లైన్‌తో సమగ్ర డ్యాష్‌బోర్డ్ తీసుకువస్తున్నాం. ఫిర్యాదు వచ్చిన 10 నిమిషాల్లో బ్యాంకును సంప్రదించి నిందితుని అకౌంట్లో డబ్బులు ఫ్రీజ్ చేసేలా వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం. సైబర్ నేరాలపై టెక్నాలజీ ɑ ఏఐ ఉపయోగించుకునేందుకు ఆర్బీఐ, ప్రముఖ బ్యాంకులతో కలిసి వీబశ్రీవఎబత్వతీ.ూ× అమలు దిశగా చర్యలు తీసుకువస్తున్నాం. కెపాసిటీ బిల్డింగ్‌లో భాగంగా ఏడాది కాలంలో 500 మంది పోలీసు అధికారులకు సైబర్ క్రైంపై ట్రైనింగ్ ఇస్తాం. 3 టైర్ ఆర్కిటెక్చర్ ద్వారా 28 జిల్లాల్లో సైబర్ యూనిట్లతో పాటు 4 చోట్ల రీజనల్ హబ్‌లను ఏర్పాటు చేస్తాం. వీటితో పాటు ప్రజలు సైబర్ క్రైం బారిన పడకుండా పెద్దఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తాం. ఏడాదిలో 3 వేల కార్యక్రమాలు వివిధ స్థాయిల్లో, వివిధ రూపాల్లో చేపడతాం. ఏపీ సీఐడీ, ఏపీటీఎస్ బృందం న్యూఢిల్లీలోని ఇండియన్ సైబర్ క్రైం కో ఆర్డినేషన్ సెంటర్‌ను సందర్శించి అక్కడి వ్యవస్థలను అధ్యయనం చేసింది. అక్కడ అవలంభిస్తున్న పాలసీల ఆధారంగా రాష్ట్ర జఎవెవతీ ఖీబంఱఅశీఅ రూపకల్పన చేపడుతున్నాం. టాప్ బ్యాంక్‌ల నోడల్ అధికారుల నియామకం, 30 నిమిషాల ఎస్‌ఎల్‌ఏ కోసం బ్యాంకులతో ఒప్పందాలు చేసుకుంటాం. సీసీఎస్ పోలీస్ స్టేషన్లను ప్రత్యేక దర్యాప్తు యూనిట్లుగా అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. ఈ విధంగా అన్ని చర్యలను తీసుకుని సైబర్ మోసాలకు, నేరాలకు అడ్డుకట్ట వేస్తాం" అని ముఖ్యమంత్రికి డీజీపీ వివరించారు.



**డిజిటల్ అరెస్టులని ఫోన్ చేసేవాళ్లు అరెస్టవ్వాలి : సీఎం..** అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...."రాష్ట్రాన్ని సైబర్ నేరాల రహిత రాష్ట్రంగా మార్చాలి. దీని కోసం అన్ని బ్యాంకర్లు, పోలీసు విభాగం, ఏపీటీఎస్, ఆర్థిక శాఖలు సమన్వయంతో పనిచేయాలి. నేరస్తులు కొత్త కొత్త పద్దతుల్లో నేరాలకు పాల్పడుతున్నందున దానికి అనుగుణంగా పోలీసుల కౌంటర్ ప్లాన్ ఉండాలి. ముఖ్యంగా డిజిటల్ అరెస్టు విషయంలో విద్యావంతులు సైతం మోసపోతున్నారని... డిజిటల్ అరెస్టు లేదనే విషయాన్ని ప్రజల్లో నాటకుపోయేలా చేయాలి. డిజిటల్ అరెస్టులని ఫోన్ చేసేవాళు అరెస్టై తీరాలి. ఆ తరహాలో కఠిన చర్యలు ఉండాలి. ఏళ్ల తరబడి కష్టపడి ప్రజలు దాచుకున్న సొమ్ములను సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్టుల పేరుతో దోచుకుంటున్నారు. దీని వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తోంది. ఏపీ సైబర్ నేరాల నియంత్రణకు తీసుకునే చర్యలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలి. సైబర్ నేరగాళ్ల పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలి. ఏపీ ప్రజలను మోసం చేస్తే....తప్పించుకోలేం అనే హెచ్చరిక క్రిమినల్స్‌కు చేరాలి. ఆ స్థాయిలో భయం కల్పించేలా పోలీసు దర్యాప్తు, యాక్షన్ ఉండాలి" అని సీఎం చంద్రబాబు అన్నారు. సచివాలయంలో జరిగిన సమీక్షకు సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్, ఈగల్ చీఫ్ ఆకే రవికృష్ణ, స్పెషల్ సెక్రటరీ విజయ్ కుమార్ పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# టెక్స్ టైల్స్ హబ్ గా ఏపీ

● కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ● నార ఉత్పత్తుల తయారీకి ప్రోత్సాహం ● 2030 నాటికి 350 బిలియన్ డాలర్ల టెక్స్ టైల్స్ ఉత్పత్తుల ఎగుమతుల లక్ష్యం ● బ్రాండింగ్ మాస్టర్ చంద్రబాబు ● మోడి, చంద్రబాబు విజనరీ లీడర్లు : కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ ● డబుల్ ఇంజన్ సర్కార్ తో ఏపీలో అభివృద్ధి పరుగులు : మంత్రి సవిత ● గత ప్రభుత్వం రప్పా రప్పా తీసుకొస్తే... ● కూటమి ప్రభుత్వం టెక్స్ టైల్స్, అపెరల్ పాలసీకి శ్రీకారం చుట్టింది ● చేనేత, హస్త కళాకారులకు 365 రోజుల పాటు ఉపాధి కల్పిస్తాం : మంత్రి సవిత



**విజయవాడ, కలంకౌంటర్ :** ఏపీని టెక్స్ టైల్స్ హబ్ గా అభివృద్ధి చేయనున్నామని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా అభివృద్ధి చేయనుందని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ తెలిపారు. 2030 నాటికి 350 బిలియన్ డాలర్ల టెక్స్ టైల్స్ ఉత్పత్తుల ఎగుమతులను లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. బ్రాండింగ్ కు మాస్టర్ సీఎం చంద్రబాబు అని, ఆయన నేతృత్వంలో అమరావతి నిర్మాణం తథ్యమని అన్నారు. మోడీ, చంద్రబాబు విజనరీ నాయకులని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రాను నిర్మిస్తామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. కూటమి ప్రభుత్వం నూతన టెక్స్ టైల్స్, అపెరల్ పాలసీ తీసుకొస్తే, గత ప్రభుత్వ పాలకులు రప్పా రప్పా పాలసీ అమలు చేశారంటూ వైసీపీని విమర్శించారు. విజయవాడలో ఓ హోటల్ లో రాష్ట్రంలో చేనేత, జౌళి శాఖ, సెంట్రల్ సిల్క్ బోర్డు అధికారులతో కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ శుక్రవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో చేనేత, హస్త కళల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు. చేనేత, హస్త కళాకారులకు 365 రోజుల పాటు ఉపాధి కల్పిస్తూనే, పర్యావరణ పరిరక్షణకు నార ఉత్పత్తుల తయారీకి ప్రోత్సాహిస్తున్నామని తెలిపారు. అరటి, పైనాపిల్, చెరకు నారలతో ఉత్పత్తుల తయారీకి అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ఏపీని టెక్స్ టైల్స్ హబ్ గా అభివృద్ధి చేయాలన్న కూటమి ప్రభుత్వ లక్ష్యానికి కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. 2030 నాటికి దేశం నుంచి 350 బిలియన్ డాలర్ల టెక్స్ టైల్స్ ఉత్పత్తుల ఎగుమతులను లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

**బ్రాండింగ్ మాస్టర్ సీఎం చంద్రబాబు ..** సీఎం చంద్రబాబు అంటేనే గుర్తుకొచ్చేది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అని కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ తెలిపారు. దేశాభివృద్ధిలో చంద్రబాబు పాత్ర ప్రశంసనీయమన్నారు. ప్రధాని నరేంద్రమోడి, సీఎం చంద్రబాబు విజనరీ నాయకులున్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఏపీ అమరావతి రాజధాని నిర్మాణం తథ్యమన్నారు. ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటోందన్నారు.

**పెట్రోల్ ధరలు మనదేశంలోనే స్వల్పం పెరుగుదల..** పశ్చిమాసియా, రష్యా - ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో ఇంధన ధరలు అమాంతంగా పెరిగాయని కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ తెలిపారు. ప్రపంచంలోని అన్ని దేశాల్లో కంటే ఇండియాలోనే పెట్రోల్, డీజిల్ ధరలు స్వల్పంగా పెరిగాయన్నారు. భారత్ లో లీటర్ పై రూ.10లు పెరిగితే, అమెరికాలో 44 శాతం మేర ధరలు పెరిగాయన్నారు. ఫ్రాన్స్, చైనాలోనూ ఇంధన ధరలు భారీ ఎత్తున పెరిగాయన్నారు. భారత్ లో యువత అధికంగా ఉందని, యువ భారత్ అండతో త్వరలోనే విశ్వ గురుగా ఆవిర్భవించనున్నామని కేంద్రమంత్రి ఆశాభావం వ్యక్తంచేశారు.

**కేంద్రం సహకారంతో నార ఉత్పత్తులకు ప్రోత్సాహం : మంత్రి సవిత..** డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఏపీలో చేనేత, హస్త కళల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. అరటి, చెరకు, పైనాపిల్ నారలతో ఉత్పత్తుల తయారీకి ప్రోత్సాహం అందివ్వడానికి కేంద్ర జౌళి శాఖ ముందుకొచ్చిందన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒకరిని పారిశ్రామిక వేత్తగా తీర్చిదిద్దే లక్ష్యలో భాగంగా నారా ఉత్పత్తుల తయారీకి ప్రాధాన్యమిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రాను నిర్మిస్తామని మంత్రి సవిత తెలిపారు. గత ప్రభుత్వం రప్పా రప్పా పాలసీని తీసుకొస్తే, తమ ప్రభుత్వం చేనేత, హస్తకళల అభివృద్ధికి టెక్స్ టైల్స్, అపెరల్ పాలసీ తీసుకొచ్చిందన్నారు. అనంతరం కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ ను, మంత్రి సవితను చేనేత, జౌళి శాఖ, సెంట్రల్ సిల్క్ బోర్డు అధికారులు ఘనంగా సత్కరించారు. అంతకుముందు హోటల్ లో ఏర్పాటు చేసిన చేనేత, హస్త కళల స్టాళ్లను మంత్రి సవితతో కలిసి కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ పరిశీలించారు. చేనేత, హస్త కళారూపాల తయారీ, వాటి ప్రాచుర్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత, జౌళి శాఖ గౌరవ సలహాదారు సుచిత్ర ఎల్లా, ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, కమిషనర్ రేఖారాణి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని జౌళి రంగంలో ప్రముఖ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి

## –కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్









**బాపులపాడు,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని జౌళి రంగంలో ప్రముఖ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అన్ని విధాల కృషి చేస్తామని కేంద్ర చేనేత జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా తొలిరోజు శుక్రవారం కేంద్ర చేనేత జౌళి శాఖ మంత్రి గిరిరాజు సింగ్ కృష్ణాజిల్లా గన్నవరం లోని విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకొని అటు నుంచి నేరుగా బాపులపాడు మండలంలోని మల్లవల్లి పారిశ్రామిక వాడలో ఉన్న స్పిన్ టెక్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను సందర్శించారు. రాష్ట్ర బీసీ ఈడబ్ల్యూఎస్ సంక్షేమం చేనేత జౌళి శాఖ మంత్రి సవిత , స్పిన్ టెక్స్ ఇండియా లిమిటెడ్ ఎండి వల్లభనేని సుధాకర్ చౌదరి మంత్రికి పుష్పగుచ్చాలు అందజేసి సాదర పూర్వకంగా స్వాగతం తెలిపారు. అనంతరం కేంద్ర మంత్రి స్పిన్ టెక్స్ ప్రాంగణంలో పారిశ్రామికవేత్తలతో సమావేశం నిర్వహించి పట్టు పరిశ్రమ తదితర పరిశ్రమల ఏర్పాటుపై చర్చించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు రోజుల పర్యటనకు వచ్చానని అందులో మొదటి రోజు విజయవాడ లోనూ రెండవ రోజు విశాఖపట్నంలో పర్యటిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రినీ కలిసి, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌ను ఒక జౌళి రంగ ప్రముఖ రాష్ట్రంగా ఎలా అభివృద్ధి చేయవచ్చనే విషయంపై చర్చిస్తామన్నారు. ప్రముఖ. ఆంధ్రప్రదేశ్ ఏ రంగంలోనైనా ముందుకు వెళ్లగలిగే సామర్థ్యం ఉన్న రాష్ట్రం అన్నారు.. ముఖ్యంగా పత్తి (కాటన్) విషయంలో ప్రపంచవ్యాప్తంగా హెక్టారుకు 2000 కిలోల దిగుబడి వస్తుండగా, భారతదేశంలో మాత్రం సగటు 450 కిలోల మాత్రమే వస్తోందన్నారు. . ఈ పరిస్థితిని ఎలా మార్చాలి? విత్తనాల (సీడ్స్) విషయంలో ప్రత్యేక విధానం అవసరమా? రాష్ట్రంలో పత్తి ఉత్పత్తి అత్యధికంగా ఎలా పెంచాలి? అనే అంశాలపై చర్చించామన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ చేనేత రంగానికి ఎంతో ప్రసిద్ధి చెందిందన్నారు. ఇటీవల ఒక క్లస్టర్‌ను మేము ఆమోదించామన్నారు. . చేనేత రంగం రాష్ట్రానికి ఎంతో ముఖ్యమైనదన్నారు. ఇప్పటివరకు చేనేత రంగానికి పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్, ఇకపై జౌళి రంగంలో కూడా ప్రముఖ కేంద్రంగా ఎదగాలున్నది తమ లక్ష్యం అన్నారు . ముఖ్యంగా సాంకేతిక పరంగా జౌళి రంగం ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. . రేపు తాను విశాఖపట్నంలో గ్లాస్ ఫైబర్ యూనిట్‌ను ప్రారంభించబోతున్నానన్నారు. . గ్లాస్ ఫైబర్, కార్బన్ ఫైబర్, గ్రాఫీన్ వంటి ఆధునిక రంగాల్లో అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. భారత ప్రభుత్వం జౌళి రంగానికి రూ.10,860 కోట్ల పీఎల్ఐ (ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్) ప్రకటించిందన్నారు. అందులో ఆంధ్రప్రదేశ్ ఎక్కువ వాటా పొందాలని ముఖ్యమంత్రినీ కోరబోతున్నామన్నారు. .. మొత్తం రూ.11 వేల కోట్ల ప్రోత్సాహకాల్లో రాష్ట్రం అధిక భాగస్వామ్యం పొందడం అవసరమన్నారు.. ఈ విషయాన్ని చెప్పేందుకే తాను వచ్చానని. ఇంకా కొన్ని చిన్న చిన్న అంశాలపై కూడా చర్చిస్తామన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ 12 ఏళ్ల పాలనలో ప్రజల్లో ఆశను నింపారన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. కరోనా సమయంలో ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వృద్ధి ఆగిపోయిందనీ, మోదీజీ నాయకత్వంలో భారత్ అభివృద్ధిని కొనసాగించిందన్నారు. 2022 తర్వాత మోదీజీ పెట్రోల్, డీజిల్ ధరలను పెంచలేదన్నారు మొత్తం మీద రూ.10 మాత్రమే పెరిగిందన్నారు. . కానీ అమెరికా వంటి దేశాలు రెండు నెలల క్రితమే 44 శాతం వరకు ధరలు పెంచాయన్నారు. చైనా, జపాన్, జర్మనీ కూడా ధరలు పెంచాయన్నారు. . మన దేశానికి స్వంతంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ లేనప్పటికీ మోదీజీ సమర్థంగా నిర్వహిస్తున్నారన్నారు. .ఇటీవల యూఏఈతో కుదిరిన ఒప్పందం దేశ ప్రయోజనాలకు ఉపయోగపడుతుందన్నారు. తదుపరి స్పిన్టెక్స్ పరిశ్రమ ప్రాంగణంలో కేంద్ర మంత్రి మొక్కలు నాటి, పుంగనూరు ఆవులను, దూడలను ఎంతో ఆప్యాయంగా నిమురుతూ ప్రతి ఇంట్లోనూ చిన్న పాటి పరిమాణంలో ఉన్న ఇటువంటి పుంగనూరు ఆవులను పెంచుకోవాలన్నారు. అనంతరం పుంగనూరు ఎద్దులను, ఒంగోలు గిత్తలను పరిశీలించారు. తదనంతరం కేంద్ర మంత్రి ప్రాంగణంలోని జౌళి పరిశ్రమ యూనిట్ సందర్శించి తయారీ విధానాన్ని అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి వెంట రాష్ట్ర చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి, కృష్ణ జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, కేంద్ర సిల్క్ బోర్డ్ సభ్య కార్యదర్శి సిఈఓశివకుమార్, డైరెక్టర్ గిరీష , కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధి నీరబ్ కుమార్, కేంద్ర జౌళి కార్పొరేషన్ గుంటూరు డివిజనల్ కార్యాలయ డిప్యూటీ డైరెక్టర్ ధనశేఖరన్, చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు వనజ, సాయిప్రసాద్, డిఐసి జిఎం వెంకటరావు, ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ జ్యోతి, డి ఎల్ డి ఓ సునీత శర్మ , డివిల్ పి ఓ సంపత్ కుమారి, గన్నవరం డిఎస్పి శ్రీనివాస్, స్పెంటెక్స్ డైరెక్టర్ రవికుమార్, స్పిన్నింగ్ మిల్ అసోసియేషన్ మాజీ చైర్మన్ పున్నయ్య చౌదరి తదితర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# అకాల వర్షం .... అపార నష్టం

## అరటి, బొప్పాయి పంటలకు అపార నష్టం





**మోపిదేవి,కలంకౌంటర్ :** నిండు వేసవికాలం, రోహిణి కార్తీ సమీపించగా బండరాళ్లు సైతం ఎండలకు పగులుతాయి అనుకున్న తరుణంలో గురువారం రాత్రి వీచిన బలమైన ఈదురుగాలు, అకాల వర్షం కు వాణిజ్య పంటలు నేలకొరిగి రైతులకు అపార నష్టం వాటిల్లింది. మండలంలోని లంక గ్రామాలు వాణిజ్య పంటలు కూరగాయ పంటలు సాగు చేసే మోపిదేవి లంక,, నాగయి తిప్ప, పోచగానిలంక, కోసూరు వారి పాలెం, బొబ్బర్లంక గ్రామాలలో ఎక్కువగా వాణిజ్య, కూరగాయల పంటలు సాగు చేస్తుంటారు. అరటి, బొప్పాయి, మునగ, మామిడి పంటలు ప్రస్తుతం సాగులో ఉన్నాయి. మామిడి పంట ప్రస్తుతం మంచి ధర పలుకుతుంది అని అనుకుంటున్న తరుణంలో... అసలే అంతంతమాత్రంగా ఉన్న కాపు కాస్త బలమైన గాలులకు నేల రాలాయి. అరటి పంటకు లక్షల రూపాయలు వెచ్చించి సాగు చేసి వాసాలు సైతం కొనుగోలు చేసి బిగించగా బలంగా గాలులు వేయడంతో వాసాలు విరిగి చెట్లు విరిగి నేలకొరిగాయి. ప్రస్తుతం అరటి చెట్లు ఇప్పుడే ఈత దశలో ఉన్నాయి. మరో 20 రోజులలో పంట చేతికి వస్తుంది అనుకుంటున్న తరుణంలో ఒక్కసారిగా అరటి చెట్లు వెన్ను విరిగి పడటంతో రైతు ఆర్థికంగా తీవ్ర నష్టాల చవిచూడాల్సి వచ్చింది. బొప్పాయి మునగ చెట్లు సైతం ఈదురు గాలులు అకాల వర్షాలకు చెట్లు విరిగి పడటంతో రైతు వాటిని చూసి తీవ్ర నిరాశకు లోనయ్యారు. ఇప్పటికే వేలాది రూపాయలు పెట్టుబడిగా పెట్టి సాగు చేసిన పంటలు మరికొద్ది రోజులలో చేతికి అంది వస్తాయి అనుకుంటుండగా ఒక్కసారిగా వీచిన ఆకాల వర్షాలు ఈదురు గాలులకు నేలమట్టం అవటంతో ఆర్థికంగా కోలుకోలేని నష్టాల పాలయ్యామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .

# సాంఘిక సంక్షేమ, గురుకులాల ప్రతిభావంతులకు ఘన సన్మానం

● 297 మందికి పురస్కారాలు ప్రదానం ● విద్యార్థుల భద్రత కోసం హాస్టళ్లలో సీసీ కెమెరాలు ● అన్ని హాస్టల్స్ లో జూన్ కల్లా మంచినీటి ఆర్వో ప్లాంట్ల నిర్మాణం పూర్తి ● సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి







**విజయవాడ, కలంకౌంటర్ :** ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను విద్యా పరంగా ఉన్నత శిఖరాలకు చేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అందుకే గతంలో ఎన్నడూలేని విధంగా సాంఘిక సంక్షేమ హాస్టల్స్, గురుకుల విద్యాలయాల్లో మౌలిక వసతులు పెద్ద ఎత్తున కల్పిస్తున్నామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రంలో సాంఘిక సంక్షేమ హాస్టల్స్, గురుకుల విద్యాలయాలు, వసతి గృహాల విద్యార్థులు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, సిబ్బందికి 2025-26 సంవత్సరానికి ఎస్ఎస్ సీ, ఇంటర్మీడియట్ పరీక్షలో అత్యుత్తమ ర్యాంకులు సాధించినందుకు సన్మాన కార్యక్రమాన్ని సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ... ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యంమని అందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు కల్పించి వారిని ఉన్నత శిఖరాలకు చేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. చదువే జీవితాన్ని మార్చగల శక్తివంతమైన సాధనమని పేర్కొన్న మంత్రి, అభివృద్ధికి కులాలు అడ్డంకి కావని, విద్య ద్వారానే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాస్టళ్లలో సానిటేషన్, నాణ్యమైన ఆహారం, వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తున్నారని తెలిపారు. మంత్రి నారా లోకేష్ ప్రవేశపెట్టిన '100 డేస్ యాక్షన్ ప్లాన్' ఫలితంగా గురుకులాలు, హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులు పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించారని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల ఆడపిల్లలకు సు-రక్షిత వాతావరణంలో నాణ్యమైన విద్య అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఏడాది పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ మార్కులు సాధించిన 165 మంది రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులను, 132 మంది హాస్టల్ విద్యార్థులను ప్రభుత్వం ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు. విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, 3.53 లక్షల మంది ఎస్సీ విద్యార్థులకు రూ. 917 కోట్లు, 2.51 లక్షల మంది ప్రీ-మెట్రిక్ విద్యార్థులకు రూ.320 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు. హాస్టళ్ల మరమ్మతులు, అదనపు మరుగుదొడ్లు, కొత్త భవనాల నిర్మాణానికి వందల కోట్ల రూపాయలు కేటాయించినట్లు తెలిపారు. విద్యార్థుల భద్రత కోసం హాస్టళ్లలో సీసీ కెమెరాలు, శానిటేషన్ కోసం ప్రత్యేక అవుట్‌సోర్సింగ్ వ్యవస్థ, ఆరోగ్య పరిరక్షణ కోసం ఆధునిక సేవలు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. హెడ్ ఆఫీస్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఐఐటీ, నీట్ కోచింగ్ కేంద్రాల సంఖ్యను 10 కు పెంచి, కొత్తగా ఎక్సలెన్స్ సెంటర్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది 187 మంది విద్యార్థులు వివిధ జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో అర్హత సాధించారని పేర్కొన్నారు. గీతం ఇన్‌స్టిట్యూట్స్ సహకారంతో 600 మంది సోషల్, ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థులకు ఉన్నత విద్య, వసతి, ఫీజులను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి తెలియజేశారు. సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం.ఎం. నాయక్ మాట్లాడుతూ.. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి కి విద్యార్థులు, విద్యా సంబంధ కార్యక్రమాలు అంటే చాలా మక్కువని అందుకే తరచూ విద్యార్థులకు కల్పించే సౌకర్యాలపై సమీక్ష చేస్తారన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను అందిపుచ్చుకుని తమ జీవితాలను అత్యుత్తంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియెట్ లో సాధించిన మార్కులు జీవితాంతం గుర్తుంటాయని వీటి ఆధారంగా తమ కెరీర్ ను మలచుకోవాలన్నారు. తల్లిదండ్రులు కూడా ఆడబిడ్డలను విద్యాపరంగా ప్రోత్సాహించ చాలన్నారు. రాష్ట్ర స్థాయిలో మొదటి, రెండు, మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలతో పాటు వరుసగా రూ. 20,000, రూ. 15,000, రూ. 10,000 నగదు బహుమతులు అందజేశారు. అలాగే జిల్లా స్థాయి టాపర్లను కూడా ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలతో సత్కరించారు. అత్యుత్తమ ఫలితాల సాధనలో విశేష కృషి చేసిన అధికారులు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర, జిల్లా స్థాయి టాపర్లు, అధికారులు, ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు తదితరులు కలిపి మొత్తం 297 మందికి అవార్డులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ కార్యదర్శి ప్రసన్న వెంకటేష్. వి, సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బి. లావణ్య వేణి, తదితరులు పాల్గొన్నారు.

# పంచ్ ప్రభాకర్ పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు




**దర్శి,కలంకౌంటర్ :** ఆర్యవైశ్య జాతిని , మాజీ మంత్రి, దానశీలి టీజీ వెంకటేష్ ను కించపరుస్తూ సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసిన పంచ్ ప్రభాకర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ దర్శి పోలీస్ స్టేషన్ లో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోట హనుమంతరావు ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం,తెలుగు రాష్ట్రం కోసం ప్రాణాలు త్యాగం చేసిన మహనీయులు పుట్టిన జాతి,సమాజంలో శాంతి కోసం ప్రాణ త్యాగం చేసిన వాసవి అమ్మవారి చరిత్ర తెలుసుకోవాలని సూచించారు. అన్ని వర్గాలను అభిమానిస్తూ సేవా దృక్పథం,సమాజ సౌభాగ్యం కోసం కృషి చేసే ఆర్యవైశ్యుల్ని కించపరిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.పంచ్ ప్రభాకర్ పై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోట హనుమంతరావు కోరారు.

# పంచ్ ప్రభాకర్ పై ఫిర్యాదు



**విజయవాడ,కలంకౌంటర్ :** ఆర్యవైశ్యుల్ని, ప్రముఖ పారిశ్రామిక వేత్త,ఏపీ ఆర్యవైశ్య మహాసభ గౌరవ చైర్మన్ టీజీ వెంకటేష్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన పంచ్ ప్రభాకర్ పై ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ గౌరవాధ్యక్షుడు పెనుగొండ సుబ్బారాయుడు ఆద్వర్యంలో విజయవాడ మాచవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమం లో మహాసభ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కొప్పురావూరి రజిని, ప్రధాన కార్యదర్శి అన్నం సాయి సునీత, మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దర్శి వాసు, మహాసభ రాష్ట్ర అదనపు కోశాధికారి గడ్డం సత్యనారాయణ, విజయవాడ అర్బన్ జిల్లా అధ్యక్షుడు కొత్తా ముక్తేశ్వరరరావు, ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ పవన్ , కోశాధికారి గణేష్ ,మహాసభ చీఫ్ కో ఆర్డినేటర్ తుమ్మలపెంట శ్రీనివాసులు,పి ఆర్ వో గొంట్ల రామ్మోహనరావు,పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# పంచ్ ప్రభాకర్ పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు




**విజయవాడ, కలంకౌంటర్ :** ఆర్యవైశ్య జాతిని , మాజీ మంత్రి, దానశీలి టీజీ వెంకటేష్ ను కించపరుస్తూ సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసిన పంచ్ ప్రభాకర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఇనగుదురు పోలీస్ స్టేషన్ లో కృష్ణా జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సన్నిధి సాయి శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం,తెలుగు రాష్ట్రం కోసం ప్రాణాలు త్యాగం చేసిన మహనీయులు పుట్టిన జాతి,సమాజంలో శాంతి కోసం ప్రాణ త్యాగం చేసిన వాసవి అమ్మవారి చరిత్ర తెలుసుకోవాలని సూచించారు. అన్ని వర్గాలను అభిమానిస్తూ సేవా దృక్పథం,సమాజ సౌభాగ్యం కోసం కృషి చేసే ఆర్యవైశ్యుల్ని కించపరిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.పంచ్ ప్రభాకర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు..ఈ కార్యక్రమం లో వెచ్చా గుప్తా, తుమ్మలపల్లి శ్రీనివాస్, పద్మనాభుని శేఖర్,పులవర్తి శేఖర్, పొట్టూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# రోస్టర్ విధానాన్ని పాటించాలి



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** భవిష్యత్తులో ప్రకటించిపోవు నాన్ టీచింగ్ ఉద్యోగాలకు రోస్టర్ విధానాన్ని పాటించాలని కృష్ణా విశ్వవిద్యాలయ ఉపకులపతి కూన రాంజీ కి కృష్ణా జిల్లా బీ.సీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శేకుబోయిన సుబ్రహ్మణ్యం శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గతంలో యూనివర్సిటీ లో నియామకాలు చేపట్టిన నాన్ టీచింగ్ ఉద్యోగాలలో బీ.సీ లకు అన్యాయం జరిగిందని విమర్శించారు. దీనివల్ల బీ.సీలకు నష్టం జరుగుతోందని ఆయన ఆవేదన చెందారు. కాబట్టి భవిష్యత్తులో ప్రకటించిపోవు ఉద్యోగాలలో బీ.సీలకు న్యాయం జరగడం కోసం రోస్టర్ విధానాన్ని కచ్చితంగా పాటించాలని ఉప కులపతికి వినతిపత్రం సమర్పించడం జరిగిందని సుబ్రమణ్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జోగి శివ,నిక్కు రాధాకృష్ణ,బెల్లంకొండ రవి, ఎం.రామరాజు,జన్ను గోవిందు,తదితర బీ.సీ నాయకులు పాల్గొన్నారు.

# క్లీన్ స్వీప్



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** మచిలీపట్నం 45 వ డివిజన్ లో క్లీన్ స్వీప్ కార్యక్రమం లో పాల్గొన్న అసిస్టెంట్ కమిషనర్ ఎం గోపాలరావు,స్టేట్ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పి వి ఫణి కుమార్.



# జాతీయ స్థాయి నిమాస్ అడ్వెంచర్ క్యాంప్‌కు ప్రకాశం ఎన్సీసీ క్యాడెట్ ఎంపిక



**కందుకూరు, కలంకౌంటర్ :** ప్రకాశం జిల్లా కందుకూరులోని ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల ఎన్సీసీ విభాగానికి చెందిన మూడవ సంవత్సరం ఈసీఈ విద్యార్థి డి. వెంకట రవీంద్ర జాతీయ స్థాయి "ఎస్‌పీఎల్ అడ్వెంచర్ కోర్స్-6" క్యాంప్‌కు ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణంమని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ విజయ్ శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మక శిక్షణా శిబిరం అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని డిరాంగ్‌లో గల నిమాస్ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మౌంటెనీరింగ్ అండ్ అలైడ్ స్పోర్ట్స్) కేంద్రంలో మే 31 నుండి జూన్ 9, 2026 వరకు నిర్వహించనున్నారని తెలిపారు .భారత రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన నిమాస్ దేశంలోనే భూ, జల, వాయు రంగాల్లో అడ్వెంచర్ శిక్షణ అందించే ప్రముఖ సంస్థగా ప్రత్యేక గుర్తింపు పొందింది. పర్వతారోహణ, ట్రెక్కింగ్, రివర్ రాఫ్టింగ్, పారా గ్లైడింగ్ వంటి సాహస క్రీడల్లో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారని తెలిపారు.ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల ఎన్సీసీ విభాగం సమర్థవంతమైన శిక్షణ, క్రమశిక్షణతో విద్యార్థులను జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతుండగా, 34 ఆంధ్ర బెటాలియన్ ఒంగోలు అందిస్తున్న మార్గదర్శకత్వం వల్ల విద్యార్థులు విశిష్ట అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారని కళాశాల వర్గాలు పేర్కొన్నాయి.కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఎన్సీసీ అధికారులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు రవీంద్రను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# రాజేంద్రప్రసాదు కు పుట్టిన రోజు వేడుకలు



**ఉయ్యూరు,కలంకౌంటర్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్కు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రాజేంద్రప్రసాద్ను ఉదయం ఆయన నివాసంలో పలువురు నాయకులు కలిసి పుష్పగుచ్చాలు అందచేసి పూలమాలలతో ముంచెత్తారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, 30 సంవత్సరాలుగా ఆదరిస్తూ కుటుంబ సభ్యునిగా భావించి, రాజకీయంగా ఎదుగుదలకు కారకులెన ఉయ్యూరు ప్రజలకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్, సర్పంచ్ల సంఘం నాయకులు, పార్టీ మండల అధ్యక్షుడు కుటుంబరావు, ఏఎంసీ చైర్మన్ ప్రవీణ్, క్లస్టర్ ఇన్చార్జు వి శ్రీనివాసరావు, కె వాసు, అంజిబాబు, ఫణి, అజ్మతుల్లా, వీర శ్రీనివాస్, రామకృష్ణ, రామినేని కుటుంబయ్య తది తరులు రాజేంద్రప్రసాద్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# మున్సిపాలిటీల్లో డంపింగ్ యార్డులు లేకుండా చేస్తాం: నారాయణ



**అమరావతి, కలంకౌంటర్ :** రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలను డంపింగ్ యార్డులు లేని పట్టణాలుగా మార్చేందుకు యత్నిస్తున్నామని ఏపీ మంత్రి నారాయణ చెప్పారు. ప్రస్తుతం గుంటూరు, విశాఖలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు ఉన్నాయని తెలిపారు. మరో ఆరు ప్లాంట్లను నెలకొల్పబోతున్నామని వెల్లడించారు. ఈలోగానే 107 మున్సిపాలిటీల్లో ఉత్పత్తి అయ్యే చెత్త నిర్వహణ కోసం ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. చెత్తను బయోగ్యాస్, కంపోస్ట్ గా మారుస్తామని చెప్పారు. గత ప్రభుత్వం ప్రజల నుంచి చెత్త పన్ను వసూలు చేసిందని... అయినా 150 లక్షల చెత్తను వదిలిపోయిందని నారాయణ విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం వదిలేసిన చెత్తను తాము తొలగిస్తున్నామని చెప్పారు. మున్సిపాలిటీల చెత్తను స్వచ్ఛమైన శక్తిగా మార్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. వ్యర్థాల నుంచి కూడా సంపద సృష్టించడం కూటమి ప్రభుత్వ విధానమని చెప్పారు.

# బాలింత మృతి బాధాకరం

–డి సి ఎం ఎస్ చైర్మన్ బండి రామకృష్ణ



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** 49.వ డివిజన్ ఇన్చార్జి వడ్డీ చిరంజీవి కుమార్ సమాచారంతో ఇంచార్జ్ బండి రామకృష్ణ బాలింత కుటుంబ సభ్యులను పరామర్శించారు.వాసవిభవన్ వద్ద నివసిస్తున్న ఇనగడప హరిత జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు కొరకు చేరిందని పాపకు జన్మనిచ్చి వైద్యుల నిర్లక్ష్యం కారణంగా మృతి చెందిదని తండ్రి వత్తిమిల్లీ చంద్రశేఖర్ రావు జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ వద్ద వారి ఆవేదన వ్యక్తం చేశారు ఇద్దరు చిన్నారులు తల్లి లేనిఅనాథలైనారని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు .వెంటనే స్పందించిన డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన బాలింత మృత్యువాత గురించి చరవాణిలో జిల్లా కలెక్టర్ డి కె బాలాజీకి బాధితుల ఆవేదన తెలియజేశారు స్పందించిన కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి బాధితులపై చర్యలు తీసుకుంటామని తెలిపారని పేర్కొన్నారు .మృతురాలు తండ్రి చంద్రశేఖర్ 10,000 వేల రూ ఆర్థిక సహాయం అందించారు ప్రభుత్వ పరంగా సహాయం అందెందుకు కృషి చేస్తానని బాధిత కుటుంబ సభ్యులకు బండి రామకృష్ణ అండగా ఉంటామని భరోసానిచ్చారు .ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు గడ్డం రాజు, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ సమీర్,జనసేన పార్టీ నాయకులు డివిజన్ ఇన్చార్జిలు వడ్డి నాగబాబు, రామస్వామి,మూర్తి,తులసి, చలమలశెట్టిరమేష్,కొలపల్లి గణేష్,ఏసు,నాగేశ్వర రావు, బాధిత కుటుంబ సభ్యులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మజ్జిగ పంపిణీ



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం దృశ్యం

# మహానాడు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు--ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు, కలంకౌంటర్ :** కందుకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలంగా ఉందనడానికి మహానాడు విజయవంతం కావడమే నిదర్శనమని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.మండల, గ్రామ, వార్డు పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జిలు, నీటి సంఘం ప్రెసిడెంట్లు, సొసైటీ కమిటీ సభ్యులు, ఐటిడిపి, బి ఎల్ ఏ లు, యువకులు, మహిళలు... ఇలా ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేసినందుకు అందరికీ ఎమ్మెల్యే నాగేశ్వరరావు పేరుపేరునా కృతజ్ఞతలు. ఇదే ఉత్సాహంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com